www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 4 మే 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



జగనన్న కాలనీ లబ్ధిదారులకు రుణమేళా

నెల్లూరు : జగనన్న కాలనీ లబ్ధిదారులకు గృహ రుణాలు అందించేందుకు నిర్వహించిన రుణ మేళా లో నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ పాల్గొన్నారు. స్థానిక వెంకటేశ్వరపురం జగనన్న కాలనీలో బుధవారం నిర్వహించిన రుణ మేళాలో 3,9,13,45 డివిజన్లకు చెందిన సుమారు 150 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహాలకు పావలు పథకం ద్వారా మరో 35 వేల రూపాయల రుణాన్ని వడ్డీ లేకుండా అందించనున్నామని, ఆ మొత్తంతో ఫినిషింగ్ పనులను పూర్తి చేసి గృహాలను లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. స్థానిక కాలనీ నిర్మాణ సమయం నుంచే ప్రజలకు అందుబాటులో ఉండేలా బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తామని కమిషనర్ వెల్లడించారు. విద్యుత్, వీధి దీపాలు, మంచినీరు, డ్రైన్స్, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటాయించనున్నామని కమిషనర్ తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ఈ.ఈ, డి.ఈ, ఏ.ఈలు, మెప్మా విభాగం అధికారులు ఉన్నారు.

వైసిపిలోకి 'బొమ్మిరెడ్డి'..!

రేపు రాజధానిలో చేరిక - 'ఆనం' టిడిపిలోకి వస్తారని అలక

ఆత్మకూరు నేత బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి కుమారుడు, మాజీ ఎంఎల్‌సి, జెడ్‌పి ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి రేపు వైసిపి తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన టిడిపిలో కొనసాగుతున్నారు. 2014 ఎన్నికల్లో ఆత్మకూరు టిడిపి టికెట్ ఆశించిన ఆయన అక్కడ నుంచి ప్రస్తుత వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి టిడిపిలో చేరి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తన రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నేడు మధ్యాహ్నం 3గంటలకు అమరావతిలో వైసిపిలో చేరుతున్నట్లు సమాచారం. అందుకోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు అంతంత మాత్రంగా ఉన్న ఆయన ఆనం రామనారాయణరెడ్డి మారినప్పుడల్లా తాను మరో పార్టీకి మారుతున్నారు. వెంకటగిరి టికెట్ ఆశిస్తున్నట్లు తెలిసింది..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రాజకీయనేతలు 2024 ఎన్నికల రాజకీయాలు మొదలు పెట్టారు. ఎంఎల్‌ఎ టికెటే టార్గెట్‌గా జోరుగా వైసిపి, టిడిపిలో రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే వైసిపి నుంచి ముగ్గురు ఎంఎల్‌ఎలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సస్పెండ్ అయిన తరువాత టిడిపివైపు చూస్తున్నారు. అక్టోబర్‌లో టిడిపిలో చేరుతారని తెలుస్తోంది. ఇద్దరు నేతలకు టికెట్స్ ఖరారైనట్లు తెలుస్తోంది. ఆత్మకూరు నుంచి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. మేకపాటికి మాత్రం ఎలాంటి హామీ దొరకలేదని తెలుస్తోంది. వెంకటగిరి నుంచి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మెట్టుకూరు ధనంజయరెడ్డి పేర్లు తెరపైకి వస్తున్నాయి. నెల్లూరు రూరల్ నుంచి ఆదాల ప్రభాకర్‌రెడ్డితోపాటు ఆనం విజయకుమార్‌రెడ్డి, పేర్లు ఉన్నాయి. ఉదయగిరి నుంచి భారీ సంఖ్యలో అభ్యర్థులు సిద్ధమయ్యారు. మేకపాటి రాజారెడ్డి, మెట్టుకూరు ధనంజయరెడ్డి, మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పేర్లు ఉన్నాయి. ఎన్నికల సమయానికి మరింత మంది ముందుకు రానున్నారు.

వైసిపిలోకి 'బొమ్మిరెడ్డి'..!

మాజీ ఎంఎల్‌సి, జెడ్‌పి ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి రేపు వైసిపిలో చేరనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన టిడిపిలో కొనసాగుతున్నారు. 2024లో ఆత్మకూరు నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీచేయాలని భావించారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆత్మకూరు నుంచి ఆనం రామనారాయణరెడ్డి పోటీచేస్తారని సమాచారం. దీంతో అక్కడ నుంచి తనకు ఛాన్స్ లేదని భావించిన ఆయన మళ్లీ వైసిపి గూటికి వెళ్లడానికి సిద్ధమైనట్లు తెలిసింది. చెన్నైలో వ్యాపారం చేసుకుంటున్న ఆయన ఆఘమేఘాలపై వచ్చి ఇంటిపెండెంట్‌గా ఎంఎల్‌సిగా పోటీ చేశారు. టిడిపి మద్దతుతో ఆయన ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారు. అటు తరువాత జెడ్‌పి ఛైర్మన్‌గా వైసిపి తరఫున పోటీచేసి విజయం సాధించారు. వైసిపి వెంకటగిరి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. తనకు వెంకటగిరి టికెట్ ఇస్తారని ఆశపడ్డారు. 2019 ఎన్నికల నాటికి వెంకటగిరి వైసిపి అభ్యర్థిగా ఆనం రామనారాయణరెడ్డి అక్కడకు రావడంతో ఆపార్టీకి రాజీనామా చేశారు. టిడిపిలో చేరారు. వెంకటగిరి నుంచి వచ్చినా 2024 ఎన్నికల్లో ఆత్మకూరు టిడిపి అభ్యర్థిగా తానే ఉంటానని భావిస్తున్నారు. ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆనం రామనారాయణరెడ్డి పార్టీ నుంచి బయటకొచ్చి టిడిపిలో చేరితే, ఆత్మకూరు టికెట్ ఆయనకే ఇస్తారని తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న ఆయన ఆత్మకూరు టికెట్ రాదని గ్రహించి మళ్లీ వైసిపిలోకి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అందులో భాగంగానే రేపు ఆపార్టీలో చేరుతున్నట్లు ఆపార్టీ నేతల ద్వార తెలిసింది. వెంకటగిరి టికెట్ వస్తుందనే ఆశతో ఆయన వైసిపి తీర్థం పుచ్చుకుంటున్నారని సమాచారం. ఇప్పటికే వెంకటగిరి ఇన్‌ఛార్జ్‌గా నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డిని నియమించారు. ఉదయగిరి టికెట్ ఆశిస్తున్న మెట్టుకూరు ధనంజయరెడ్డికి అక్కడ అవకాశాలు లేనట్లు, మేకపాటి కుటుంబానికే అవకాశం వస్తుందని తెలుస్తోంది. మెట్టుకూరుని అక్కడ నుంచి పోటీకి దింపుతారని ప్రచారం సాగుతోంది. ఇప్పుడు తాను ఉన్నానంటూ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి వైసిపిలోకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. రాజకీయాలు ఎప్పుడు ఎలాగైనా మారవచ్చు. ఏం జరుగుతుందో చూడాలి..

బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి

'విశాఖ ఉక్కు'ను పరిరక్షించుకుందాం..!

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

ఆత్మకూరు బస్టాండ్ వద్ద ..

నెల్లూరు : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా సిఐటియు, ఎఐటియుసి, ,ఐఎఫ్ టియు, ఎఐ ఎఫ్ టి యు(న్యూ) వామపక్షాల ఆధ్వర్యంలో నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి అన్ని ట్రేడ్ యూని యన్లు సంయుక్తంగా ప్రదర్శన నిర్వహించాయి. అనంతరం నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ మాట్లాడుతూ 3 లక్షల కోట్ల విలువ చేసే విశాఖ ఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు 9,000 కోట్లకు అమ్మాలని చేసిన నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నాడు 32 మంది బలిదానాలతో, 62 మంది పార్లమెంటు సభ్యుల రాజీనామాతో, 30 గ్రామాల ప్రజలు తమ వ్యవసాయ భూమిని త్యాగం చేస్తే విశాఖ ఉక్కును పోరాడి సాధించుకున్నామన్నారు. 30 వేల మందికి ప్రత్యక్షంగా,లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే విశాఖ ఉక్కుని ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేటు పరం కానివ్వబోమని కార్మిక వర్గాలు ప్రతిన బూనా యన్నారు. మోడీ ప్రభుత్వం దేశ ప్రజల సంపదతో నిర్మించుకున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేస్తూ నకిలీ దేశభక్తిని ప్రచారం చేస్తుందని విమర్శించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవి. ప్రసాద్ నగర కార్యదర్శి జి. నాగేశ్వర రావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కత్తి శ్రీనివాసులు, పి సుధాకర్ ఆర్ శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మూలివెంగయ్య పి శ్రీరాములు సిపిఐ నాయకులు షేక్ సిరాజ్ షేక్ షాన్ వాజ్ ఐ ఎఫ్ టి యు నాయకులు రాంబాబు ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) కిషోర్ బాబు యానాదయ్య పాల్గొన్నారు.

రూరల్ కమిటీ ఆధ్వర్యంలో..

విశాఖ ఉక్కును ప్రయివే టీకరించడాన్ని నిరసిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ , కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంతంలో సిపిఎం, సిఐటియు రూరల్ కమిటీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మ గౌరవానికి సూచికగా ఉండి ఎంతో మంది కార్మికులకు ఉపాధి కల్పించే విశాఖ ఉక్కు పరిశ్రమపై బిజెపి ప్రభుత్వ కన్నుపడిందన్నారు. ప్రయివేటు వ్యక్తి అదానికి అమ్మచూపి ఆ ఫ్యాక్టరీకి రావాల్సిన ఇనుప ఖనిజం, రా మెటీరియల్ను రాకుండా చేసి నష్టాలకు మోడీ ప్రభుత్వం గురిచేసిందని విమర్శించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అదాని కి కట్టబట్టేందుకు కుటిల ప్రయ త్నాలు ప్రారంభించిందన్నారు. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ , సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్లాడి గోపాల్ , కే .పెంచల నరసయ్య, సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, సిఐటియు కార్యదర్శివర్గ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, ఈఎస్ బాబు, నందిపాటి మాలకొండయ్య, ఆటో వర్కర్స్ యూని యన్ రూరల్ అధ్యక్షులు కె.శ్యాం సన్, శాఖ కార్యదర్శులు వెంకీ, ఎస్‌కె కాలేషా, ఆర్‌వి.రావు, ఎస్‌కె షాన్‌వాజ్, కె.మల్లికార్జున, ఆటో వర్కర్స్ నాయకులు మౌలాలి, సుబ్బయ్య, గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిట్టిబాబు , బాలాజీ, వేలంగిణి రాజా, వెంకటస్వామి, ఆవాజ్ రూరల్ నాయకులు ఎస్‌కె బాషా, ఎస్‌కె గయాజ్ పాల్గొన్నారు.

సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో...

రాష్ట్రంలో సంక్షేమ పాలన : కాకాణి

ప్రజాశక్తి -పొదలకూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు పుష్కలంగా అందుతున్నాయని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కనుపర్తి, నరసింహకండ్రిక గ్రామాల్లో బుధవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తనపై, తన ప్రభుత్వంలో జరిగిన అవినీతి పనులపై విచారణను కోరితే కోర్టు స్టేల ద్వారా అడ్డుకునే వారని తెలిపారు. గతంలో హైకోర్టు ఇచ్చిన స్టేను సుప్రీంకోర్టు ఎత్తివేసిందన్నారు. చంద్రబాబు నాయుడు ఏ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడో.. ఇవన్నీ విచారణలో వెలుగు చూసే పరిస్థితి ప్రస్తుతం ఏర్పడిం దన్నారు. మండల వైసిపి నాయకులు జి. గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కే. చిన్న బ్రహ్మయ్య, మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్, జి. నారాయణరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

ఒకటో తరగతిలో అడ్మిషన్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్రయివేట్ పాఠశాలలో ఒకటవ తరగతిలో ఉచిత ప్రవేశం కోసం ప్రభుత్వం మరో అవకాశాన్ని ఇచ్చిందని మండల విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం ఉచిత ప్రవేశ వివరాలను వెల్లడించారు. ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద 2023-24 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రయివేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి ఉచిత ప్రవేశాలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు మొదటి విడతలో దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులకు లాటరీ పద్ధతిలో ప్రయివేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి చేరేందుకు సీట్లు కేటాయించినట్లు వేణుగోపాల్ రెడ్డి చెప్పారు

ఘనంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి -రాపూరు :మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోనలో జరుగుతున్న పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలోల భాగంగా బుధవారం హంస వాహనంపై సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నసింహుడు కోనలోని అలంకార మండపంలో వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి హంస వాహనంపై కొలువు దీర్చి ఊరేగించారు.

మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి-ముత్తుకూరు :మహిళలకు పచ్చళ్ళు ఊరగాయల తయారీ విధానం పై అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పోర్టులోని అదాని ఫౌండేషన్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. ముత్తుకూరు మండలం చలివేంద్ర గ్రామానికి చెందిన పదిమంది మహిళలకు ఈ శిక్షణ ఇచ్చినట్లు అదాని ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ రంజన్ తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు అదాని ఫౌండేషన్ కషి చేస్తుందని అందులో భాగంగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చి వారి ఉపాధికి తోడ్పడుతుందని తెలిపారు. పచ్చళ్ళు ఊరగాయలు తయారీ విధానం పై శిక్షణ పూర్తిచేసుకున్న వారు స్వతగా తయారుచేసిన పచ్చళ్లను మార్కెటింగ్ చేయడంలోనూ అదాని ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రమేష్ బాబు, అనూష పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను కలిసిన డిఎస్‌పి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు డిఎస్‌పిగా ఏ రామచంద్ర నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కందు కూరు సిఐ జి వెంకట్రావు, గుడ్లూరు సీఐ సుబ్బారావు, పట్టణ ఎస్సై హనీఫ్ పాల్గొన్నారు.



ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి...

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండలంలోని కమ్మ వారిపాలెంలో బుధవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బెజవాడ లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను గ్రామస్తులకు వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకున్నారు. రోశయ్య మాట్లాడుతూ గ్రామాల్లో అభివద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. సరైన రోడ్లు, డ్రెయినేజీ వసతి లేవన్నారు. పంచాయతీ ఖాతాల్లో నిధులన్నీ ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడేసుకుందన్నారు. అనంతరం రచ్చబండ నిర్వహించారు. సర్పంచ్ ప్రతినిధి బెజవాడ హరిబాబు, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గం తెలుగురైతు అధ్యక్షులు నాదెళ్ళ వెంకట సుబ్బారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ బొద్దులూరి కొండలరావు ఉన్నారు.



అధ్వానంగా రహదారులు

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలో గ్రామీణ రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. గుంతలు.. మెట్టలుగా రహదారి తయారు కావడంతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. గుడ్లూరు నుంచి చిన్నలాటరపీ మీదుగా నరసాపురం వరకు ఉన్న 11 కిలోమీటర్ల మేర రహదారిలో అధ్వానంగా ఉన్నాయి. గుడ్లూరు - తెట్టు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పోట్లూరు దగ్గర నుంచి పాజర్లకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. ఉన్నతాధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

ప్రజాశక్తి-నెల్లూరు

క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రజలంతా సహకరించాలని, బహిరంగంగా వ్యర్థాలు వేస్తే వీధిలోని స్థానికులందరికీ జరిమానాలు విధిస్తామని కమిషనర్ కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. బుధవారం స్థానిక 7వ డివిజన్‌లోని తోట బడి, 8వ డివిజను తడికెల బజారు ప్రాంతాల్లోని శానిటేషన్ మస్టర్ పాయింట్ ను కమిషనర్ తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది హాజరును కమిషనర్ పరిశీలించారు. ముందస్తు అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరు అయ్యే సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేయాలని, నోటీసులకు జవాబు ఇవ్వని సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని ఎమ్.హెచ్.ఓ ను ఆదేశించారు. మెడికల్ సెలవుల మంజూరుకై అధికారిక మెడికల్ బోర్డు ఆసుపత్రుల సర్టిఫికెట్ లను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. 7/1 వ డివిజన్ సచివాలయం పరిధిలో ఎస్.వి.ఎస్ కల్యాణ మండపం సమీపంలో వీధిలో పేరుకున్న చెత్తను గమనించిన కమిషనర్ స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని హెచ్చరించారు. అదేవిధంగా చెత్త సేకరణ యూజర్ చార్జీలు 90 నుంచి 40 రూపాయలకు తగ్గించినందున ప్రతిఒక్కరూ బాధ్యతగా చెల్లించాలని కోరారు. యూజర్ చార్జీల చెల్లింపుకై శనివారం నాడు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని, నగర పాలక సంస్థ పరిధిలోని 54 డివిజనుల ప్రజలు బాధ్యతగా చెల్లించాలని కమిషనర్ కోరారు. ప్రత్యేక డ్రైవ్ ను కమిషనర్ స్వయంగా సందర్శించి యూజర్ చార్జీల చెల్లింపులను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్త ఉన్న ప్రాంతాలను పరిశీలిస్తున్న కమిషనర్

జాకీర్ హుస్సేన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

భారత రత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ 54వ వర్ధంతి కార్యక్రమం ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ గారు స్వతంత్ర పోరాటం లో పాల్గొన్న ప్రముఖులలో ఒకరన్నారు. భారత దేశంలో ఉన్నత విలువలతో ఉన్న భారత మూడో భారత రాష్ట్రపతిగా చేసిన సేవలకు ఆయనకి భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న బిరుదు పొందిన వ్యక్తి డాక్టర్ జాకీర్ హుస్సేన్ అని తెలిపారు. నేడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం దేశంలో మతం పేరిట ప్రజల మధ్య చీలికలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని కానీ స్వతంత్ర అనంతరం మత సామరస్యం, లౌకిక విలువలు కాపాడేందుకు డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఎంతో పరితపించారనే తెలిపారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని తీసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం కొంతమంది రాజకీయ ప్రముఖుల స్వాతంత్ర సమరయోధుల చరిత్రను పాఠాలను పాఠ్యపుస్తకాలు నుంచి తొలగించడం చాలా సిగ్గుచేటన్నారు. జిల్లాలో ఉన్న అధికార యంత్రాంగం గాని, ప్రజాప్రతినిధులుగాని డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతిని, వర్ధంతిని జరపకుండా వదిలేయడం చాలా బాధించాల్సిన విషయం అన్నారు. రాబోయే రోజుల్లో నైనా జిల్లా అధికారులు డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా, సయ్యద్ అన్సర్, పి. షబ్బీర్ 53వ డివిజన్ శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు 54వ డివిజన్ శాఖ కార్యదర్శి షేక్ జాఫర్ ఆవాజ్ సభ్యులు షేక్ ఉస్మాన్, షేక్ అమాన్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

జాకీర్ హుస్సేన్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఆవాజ్ నాయకులు

పుస్తకాలు పంపిణీ

నెల్లూరు : రత్నమ్మ చారిటబుల్ ట్రస్టు ,పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని స్వతంత్ర పార్కు దగ్గర జిల్లా గ్రంథాలయ సంస్థ దొడ్ల పద్మావతి శాఖా గ్రంథాలయానికి 100 పుస్తకాలను విశ్రాంత లేబర్ కమీషనర్ రాచపాలెం రఘు, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీ మోహన్ రాజు బహూకరించారు. ఎస్.వి.ఆర్.స్కూల్ కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు, రచయిత కె.మురళీమోహన్ రాజు, లైబ్రేరియన్ పి.మంజుల ఉన్నారు.

ఈకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా ట్రెజరీ, అకౌంట్స్ అధికారి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసి రిటైర్డ్ అయిన ప్రతి ఒక్కరు విధిగా ఈ నెల 9వ తేదిలోగా ఈకెవైసి చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలిపింది. ఈ మేరక బుధవారం ఆ సంఘం ఓ ప్రకటన విడుదల చేసింది.

పేపర్ మిల్లు ఏర్పాటుకు

ఎంఎల్‌ఎ 'మానుగుంట' కృషి చేయాలి : శివరాం

ప్రజాశక్తి -కందుకూరు :రామాయపట్నం వద్ద టిడిపి ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన పేపర్ మిల్లు ఏర్పాటు చేయడానికి ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి కృషి చేస్తే మంచి పేరు వస్తుందని మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ దివి శివరాం తెలిపారు. బుధవారం శివరాం విలేకర్లతో మాట్లాడారు. ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయు తలపెట్టిన ఏషియన్ పేపర్ మిల్లు పనులు ఈ ప్రభుత్వ హయాంలో జరగలేదన్నారు. . ఈ విషయం ఎవరైనా అడిగితే ఆ ఫైల్ ఎక్కడుందో తేవాలని మహీధర్ రెడ్డి అనడాన్ని శివరాం తప్పుపట్టారు. పరిశ్రమల శాఖ వద్ద అడిగితే ఇస్తారని ఆయన చెప్పారు. అనుభవం లేకుండా కొందరు వ్యక్తులు మాట్లాడే మాటలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని మహీధర్ రెడ్డి అనడాన్ని శివరాం తప్పు పెట్టారు. అంత వ్యంగంగా మాట్లాడాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలో ఏమి జరిగిందో.. జరగలేదు చెప్పడానికి అవసరమైతే చర్చకు తాము సిద్ధమని, అందుకు మహీధర్ రెడ్డి సిద్ధం కావాలని కోరారు. రోడ్లన్నీ అధ్వాన్నంగా ఉన్నాయని, వాటి విషయం ఎవరూ పట్టించుకోవటం లేదన్నారు. రూ. 200 కోట్లతో నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులు నాసిరకంగా జరుగుతున్నాయన్నారు.కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మందులు లేవు.. మిషనరీ పనిచేయడం లేదన్నారు.కందుకూరుని నెల్లూరు జిల్లాలో కలిపి ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే కందుకూరుని ప్రకాశం జిల్లాలో కలపటంతో పాటు పేపర్ మిల్లు ఏర్పాటుకి తాము కషి చేస్తామన్నారు. టిడిపి నాయకులు నార్న రోశయ్య, దామా మల్లేశ్వరరావు, ముచ్చు శ్రీనివాసరావు, ఎన్ వి సుబ్బారావు, బి ప్రసాద్, చిలకపాటి మధు, మోదడుగు వెంకటేశ్వర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఎ దివి శివరాం

డిగ్రీ విద్యార్థులకు పరీక్ష ఫీజు సరికాదు : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి -వెంకటాచలం : డిగ్రీ విద్యార్థులకు ఇంటర్ షిప్ ఇండియా పరీక్ష రుసుముగా ఉన్న రూ. 910 వసూలు చేయడం సరికాదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీని వాసులు పేర్కొన్నారు. తక్షణమే ఆ పరీక్ష ఫీజు రుసుం నిర్ణయాన్ని ఉపసం హరించు కోవాలన్నారు. ఈ మేరకు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు స్థానిక కాకు టూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్టర్ ,రామచంద్రారెడ్డికి బుధవారం వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న డిగ్రీ సప్లమెంటరీ పరీక్షల నుంచి 2015 లో ఫెయిల్ అయిన విద్యార్థులందరికీ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించాలని అధికారులు కోరారు నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా డిగ్రీలో సెమిస్టర్ విధానం అమలవుతున్న సందర్భంగా ఎక్కడ ఏ యూనివర్సిటీలో లేని విధంగా విక్రమ సింహపురి యూనివర్సిటీలోమాత్రమే ప్రత్యేకించి రూ. 910 వసూలు చేయడాన్ని తీవ్రంఖండించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడిపోగు కిరణ్ కిషోర్‌విద్యార్థులు, సాయి, సత్య వెంకటేష్, కిషోర్ పాల్గొన్నారు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. అమ్మవారి పాదాల చెంత ఉంచే సువర్ణ యంత్రానికి మురారిశెట్టి సుదీర్ కుమార్ భార్య మాధవి రూ.6201లు, హైదరాబాద్ వాస్తవ్యులు భవనాసి శివకుమార్ భార్య వెంకట లక్ష్మిఐశ్వర్య రూ.6201లు ఒక గ్రామ సువర్ణ యంత్రానికి విరాళం ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు బుధవారం అందజేశారు.ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఉన్నారు. పాల్గొన్నారు.

అన్నపరెడ్డి వెంకటేశ్వర్లుకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :21వ డివిజన్ సిపిఎం నాయకుడు అన్నపరెడ్డి వెంకటేశ్వర్లు రెండో వర్ధంతి సందర్భంగా ఉమా రెడ్డి గుంట సెంటర్ నందు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి స్థూపం వద్ద వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడు తూ అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు పార్టీ క్రియాశీలక కార్యకర్తగా ఉంటూ ,ఉమా రెడ్డి గుంట ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రజలను ఐక్యం చేసే దాంట్లో క్రియాశీలకంగా పనిచేశా రన్నారు. అటువంటి కార్యకర్తను కోల్పోవడం మన పార్టీకి తీరని లోటు అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం పనిచేయడమే మనం వారికి ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు. సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్ రఘురామయ్య ,సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటీ సంపత్ కుమార్ , కండే కోటేశ్వరరావు , సిపిఎం శాఖ కార్యదర్శి పోతురాజు శ్రీనివాసులు, నల్లగొండలో రమణయ్య, ఎస్.కె కాలేశా , డివైఎఫ్ఐ నాయకులు డి శ్రీనివాసులు , ఆటో కార్మిక సంఘం నాయకులు మణి, ముని ఉన్నారు.

అన్నపరెడ్డి స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-సైదాపురం :మండలంలో మన బడి నాడు-నేడు నిధులతో పాఠశాలల్లో జరుగుతోన్న అభివద్ధి పనులను ఎంపిడిఒ వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు.చాగణం,మర్లపుడి, చేకవోలు, సైదాపురంలోని మూడు పాఠశాలల్లో జరుగుతున్న అభివద్ధి పనులను ఎంపిడిఒ పరిశీలించారు. పనులన్నీ జూన్ మొదటవారంలో పూర్తయ్యేలా చూడాలని ప్రధా నోపాధ్యయులకు సూచించారు. మండల విద్యా శాఖాధికారి దయాకర్, డిఇ మణాళినిలు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం..

ప్రజాశక్తి-నెల్లూరు : జలవనురుల శాఖలో తక్కువ వేతనానికి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ఏపీ జెఏసి అమరావతి అండగా ఉంటుందని జిల్లా చైర్మన్ అల్లం పాటి పెంచల్ రెడ్డి తెలిపారు.. బుధవారం ఆయన నగరంలోని రామలింగాపురం లో జల వనరుల శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. జేఏసీ అసోసియేట్ చైర్మన్ శరత్ బాబు., కో చైర్మన్ పొదిలి చిన్నయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి చిరంజీవి ,ప్రచార కార్యదర్శి అల్లం సురేష్ బాబు, ఔట్సోర్సింగ్ లస్కర్ల సంఘం ప్రతినిధి శ్రీనివాసులు పెద్ద ఎత్తున ఔట్సోర్సింగ్ లస్కర్లు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పల్లవోలు సచివాలయం పరిధిలోని తిక్కవరం గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు గజపూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఆయన గ్రామంలో విస్తృతంగా పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికి సంక్షేమ లబ్ధి కరపత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి అందజేసిన సంక్షేమ పథకాలన్నీ అందాయా లేదా.. ముఖ్యమంత్రికి ఏం చెప్పామంటారంటూ లబ్ధిదారులతో ముచ్చటించారు. గ్రామంలో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎకు పలువురు తమ సమస్యలను విన్నవించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే సమస్య పరిష్కరించేలా అధికారులు చూడాలని

కరపత్రం అందజేస్తూ మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

ఆదేశించారు. ఓ దివ్యాంగుడు తనకు పింఛను నగదు బతుకుదెరువుకు సరిపోవడం లేదని, సహాయం చేయాలని అర్థించడంతో పరిష్కరించేలా చూస్తానన్నారు. చుక్కల భూముల సమస్య ఉందని పలువురు గ్రామస్తులు ఆయనకు తెలపడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు నడుంబిగించారని, ఇప్పటికే చుక్కల భూముల సమస్యను పరిష్కరించారని, సాదాబైనామా కోసం జిఒ విడుదల చేశారని తెలిపారు. కాబట్టి ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి తెలిపారు. హైలెవల్ కెనాల్ ద్వారా తమ గ్రామానికి నీటి సౌకర్యం కల్పించాలని ఎంఎల్‌ఎకు పలువురు కోరడంతో పనులు జరుగుతున్నాయని, ఈ విషయమై పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలుపుతున్న ప్రతి సమస్యను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని, ప్రతి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయమై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గంగినేని రవీంద్రబాబు, ఎంపిటిసి గీత, సర్పంచ్ రమాదేవి, నారాయణస్వామి, సర్పంచులు నారాయణరెడ్డి నరసింహారావు, వైసిపి నాయకులు ప్రతాప్ రెడ్డి, రామకృష్ణ, మీరావలి, మాజీ ఎంపిపి కోణంగి శ్రీనివాసులు నాయుడు, నూనె ప్రసాద్, పలు శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లూరు చెరువులో యథేచ్ఛగా భూకబ్జా

- 145 సెక్షన్‌కి తిలోదకాలు - చోద్యం చూస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ - ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి-అల్లూరు

ఆక్రమణ చెరలో వున్న చెరువు

అల్లూరు చెరువులో కొంతమంది బడానేతలు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతూ ఉంటే ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు మాట్లాడుతూ మండలంలోని చెర్లో సంఘం సమీపం సమ్మర్ స్టోరేజ్ చెరువు ప్రాంతంలో అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుందని ప్రశ్నిస్తే తమపై దాడులకు పాల్పడుతున్నారని తెలియజేశారు. ఈ భాగోతంపై నోరు మెదిపితే అర్ధరాత్రి సమయాలలో బెదిరింపులకు పాల్పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. 145 సెక్షన్ అమల్లో ఉన్నా దర్జాగా యంత్రాలతో కాలువలు, గట్లు ఏర్పాటు చేసి చుట్టూ ఫినిషింగ్ కోసం స్తంభాలు ఏర్పరుచుకున్నట్లు తెలిపారు. ఈ అక్రమాలపై ఇంతవరకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు నోరు మెదపకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు తెలుపుతున్నారు. కళ్ల ముందే బహిరంగంగా కబ్జాలు జరుగుతూ ఉంటే 145 సెక్షన్ ఎందుకని ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని పూర్తి స్థాయిలో న్యాయ విచారణ జరపాలని కోరుతున్నామన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని

నాలుగేళ్ల పరిపాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు

నాలుగేళ్ల పరిపాలనలో అభివృద్ధి అనే మాట లేకుండా రాష్ట్రాన్ని పరిపాలించిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచాడని మాజీఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావు ఎద్దేవా చేశారు. మండలంలోని డక్కునూరు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చి అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ముందుగా రామాలయంలో దైవ ఆశీర్వాదం తీసుకొని ఎస్‌సి కాలంలో ఇంటింటా పర్యటన చేశారు. తరాలు మారిన నాయకులు మారుతున్న తమ తలరాతలు మారడం లేదని దళితులు ఆవేదన వ్యక్తం చేయడంతో గతంలో గ్రామానికి రోడ్డు మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేశామని ప్రభుత్వం రాకపోవడంతో చేయలేకపోయామని ప్రభుత్వం రాగానే రెండు కిలోమీటర్ల రోడ్డును నీటి వసతిని కల్పిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వనర్ చంద్ర మధుసూదన్ రావు, చంద్ర వెంకయ్య నాయుడు, ముజ్జే లక్ష్మీనారాయణ, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసులరెడ్డి

భూ రీసర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలో జరిగే భూ రీసర్వేకు కృష్ణంపల్లి పంచాయతీ గ్రామ రైతులు సహకరించాలని తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. బుధవారం వారికి రీసర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గురువారం నుండి భూ రీసర్వే జరుగుతుందని రెవెన్యూ సిబ్బందికి పంచాయతీ రైతులు సహరించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సర్వే చేపట్టేటప్పుడు సిబ్బందికి రైతులు అందుబాటులో ఉండి తమతమ డాక్యుమెంట్ చూయించి సర్వేకు సహకరించాలన్నారు. సర్వేకు సంబంధించిన పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం సచివాలయం తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు అందించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలు అందిస్తూ సర్వేలను 100శాతం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ రవికుమార్, కార్యదర్శి శిల్ప, సచివాలయ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

5 నుంచి ధ్యానశిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో డాక్టర్ గోపాలకృష్ణ నేతృత్వంతో డాక్టర్ సి.సుబ్రహ్మణ్యం, విజయమ్మ దంపతుల ఆధ్వర్యంలో స్పిరిచ్యువల్ టాబ్లెట్స్ రీసెర్చ్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల వర్క్ షాప్ 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పట్టణంలోని ఆర్‌టిసి డిపో ఎదురుగా ఉన్న షిరిడిసాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం మొదటిరోజు జ్ఞాన దాత బి.ఇందుమతి నెల్లూరు, రెండవ రోజు జ్ఞానదూత అనురాధ నెల్లూరు, మూడవరోజు జ్ఞానదాత మోక్ష తిరుపతి వారితో ధ్యానంపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం ధ్యాన ప్రసాదం ఉంటుందని పిరమిడ్ మాస్టర్ మూరంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి నెల్లూరుపాలెం క్లస్టర్‌కు చెందిన రైతులు 1010పొగాకు బేళ్లను రైతులు వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 977బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 20పొగాకు బేళ్లను తిరస్కరించగా, అధిక బరువుతో ఉన్న 13పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. వీటిలో ఎన్ఎస్ 12ఎన్ బి02సి ఆర్06ఉన్నాయన్నారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.200రూపాయలు కాగా కనిష్ఠ ధర రూ.175, సగటు ధర రూ.193.62 నమోదు కాగా, వేలంలో 11మంది వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

డిఎస్‌సి అభ్యర్థులకు న్యాయం చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-నెల్లూరు

1998 డిఎస్‌సి అభ్యర్థులందరికీ న్యాయం చేయాలంటూ కెవిపిఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి, వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1998 డిఎస్‌సిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు పలుకారణాలు చూపి అప్పటి ముఖ్యమంత్రులు నియామకాలను నిరాకరించారన్నారు. ప్రజాసంఘాలు, అభ్యర్థుల విన్నపాలను పరిగణలోకి తీసుకొన్న జగన్‌మోహన్ రెడ్డి అందరికీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారన్నారు. కానీ కొందరికే అపాయింట్‌మెంట్ ఇచ్చి, మరికొందరికి మొండి చేయచూపించారని విమర్శించారు. అదీ రోష్టర్ పద్ధతి పాటించలేదన్నారు. రాజ్యాంగ బద్ధమైన రిజర్వేషన్లను పాటించలేదని తెలిపారు. మొత్తాన్ని పున: సమీక్షించి అభ్యర్థులందరికీ న్యాయం చేయాలని కెవిపిఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య, ఆలూరు తిరుపాలు, డిఎస్‌సి అభ్యర్థుల పక్షాన వెంకట క్రిష్టయ్య, జయరామయ్య, శ్రీనివాసులు, సుబ్బ రాయుడు, రమణయ్య, వెంకటసుబ్బయ్య, అనిత, సునీత తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డ్ గ్రహీతలను ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ సన్మానించారు. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో అంతర్జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా వెంగళరావు నగర్ పంచాయతీ జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డ్ అందుకున్న వారిని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చేలా ఆయా గ్రామ సర్పంచ్‌కు కృషి చేయాలన్నారు. వెంగళరావునగర్ గ్రామ పంచాయతీకి జిల్లా స్థాయిలో పేదరిక నిర్మూలన అనే అంశంపై ఉత్తమ పంచాయతీగా అవార్డు దక్కడం అభినందనీయమని ఇదే స్ఫూర్తితో జాతీయ రాష్ట్రస్థాయిలో అవార్డులు దక్కే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల విస్తరణ అధికారి మల్లికార్జున్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు అవార్డు సాధించాలని కోరారు. అనంతరం సర్పంచ్ మొంద్రు కార్యదర్శి షేక్ అంచె హీనా, డిడిఒ కార్యదర్శి అమర్నాథన్‌ను శాలువాలతో గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎఒ రేణుక, జూనియర్ అసిస్టెంట్ గౌస్ అహ్మద్, మండల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జెడి సుధాకర్ రాజు

రైతు భరోసా కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని నార్త్ ఆములూరు, పురిణి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాలను బుధవారం జిల్లా అగ్రికల్చర్ జెడి సుధాకర్ రాజు పలు రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కిసాన్‌కి అర్హులైన రైతులందరూ ఈ కెవైసి తప్పని సరిగా చేసుకోవాలని తెలియజేశారు. మే చివరన, కాకపోతే జూన్ మొదటి వారంలో 14వ విడత రైతులకు పిఎం కిసాన్ పథకం ద్వారా నగదు జమవుతుందని తెలిపారు. రైతులకు సంబంధించిన భూమి ఆధార్‌తో లింకు, బ్యాంకులకు అనుసంధానం కావాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు, తదితరులున్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో

ప్రజాశక్తి-కోవూరు

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ వ్యతిరేకిస్తూ బజార్ సెంటర్లో బుధవారం ప్రజా సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజల ఆస్తులను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అమ్మడం దారుణమన్నారు. విశాఖ ఉక్కు ఉద్యోగులు, కార్మికులు 810 రోజులుగా ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగిస్తుంటే కేంద్రం పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో జి.బుజ్జన్న, బి.పెద్దన్న, జి.సురేష్, పి. సురేంద్ర, వి.భాస్కర్, షేక్ ఖాదర్ బాషా, వి.రత్నమ్మ, షేక్ హామీదా, టీ లీలమ్మ, షేక్ అఫ్రోజ్, షేక్ కాలేషా, వి.మణి, వెంకటేశ్వర్లు, మస్తానయ్య, షేక్ ఖాదర్‌బాషా, షేక్ జాన్ బాషా, ఎన్ మోహన్, ఈగ హరి, తదితరులు పాల్గొన్నారు.

వేగంగా మారుతున్న రాష్ట్ర రాజకీయం : ఆనం

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్ర రాజకీయాలు వేగంగా మారుతున్నాయని మాజీ మంత్రి, వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండల నాయకులతో సమావేశమయ్యారు. ఆయన బద్వేల్ నుండి నెల్లూరు వెళ్తూ శాఖామూరి నారాయణ గెస్ట్‌హౌస్ వద్ద గతంలో ఆయనతో కలసి పనులు సాధించిన నాయకులతో కలసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆనంను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలు మన ఆలోచనలకు అందనంత వేగంగా మారుతున్నా యన్నారు. దాదాపు 4 సంవత్సరాల రాజకీయంలో వైసిపి ప్రభుత్వం మనుగడ సుస్థిరం అవుతుందని మొదట అందరం భావించామని, రానురాను ప్రభుత్వ పెద్దలు తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రభుత్వ మనుగడ 10మాసాలలో ప్రశ్నార్థకంగా మారిందన్నారు. వేగంగా మార్పులు చోటు చేసుకోవడం ఎవరూ ఊహించలేదని తెలిపారు. ప్రభుత్వ పెద్దల్లో గానీ, సలహాదారుల్లో గానీ కించెత్తు మార్పు రాకపోగా

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి

ఎవరు ఏం అనుకున్న తమకేమి అనే ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. ఏకపక్ష ధోరణిలో ప్రజాస్వామ్యం నడుస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఉండే నిబద్ధత విధానాలు లేవన్నారు. ఒంటెద్దు పొగడ్తలతో అంతా తానే అనే ధోరణి తప్ప భారతదేశ రాజ్యాంగంలో ఉన్న సమైక్య స్ఫూర్తి అందరి ఆలోచనలతో ముందుకు నడవాల్సిన పరిస్థితి ప్రస్తుత ప్రభుత్వంలో కనిపించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో మున్ముందు అందరూ నాయకులు కార్యకర్తలు కలిసే సందర్భాలు ఉన్నాయన్నారు. నాయకులు శాఖమూరి నారాయణ, రాటకొండ లక్ష్మయ్య, ఎరుకులయ్య, హజరత్‌బాబు తదితరులు ఉన్నారు.

పాలిటెక్నిక్ కాలేజీలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - కావలి

రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుశీల్‌కుమార్ ప్రియా ఆధ్వర్యంలో బుధవారం బళ్లారి జిందాల్‌స్టీల్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు 65మంది బాలురు, 7మంది బాలికలు హాజరయ్యారు. ఈ ఎంపికలు ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 10వ తేదీ రాష్ట్రమంతా నిర్వహించారు. 120మంది ఆన్‌లైన్‌లో పరీక్షరాయగా 110మంది పాసై, ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వారిలో 72మంది పాల్గొని గ్రూప్ డిస్కషన్, టెక్నికల్, హె.చ్.ఆర్.రౌండ్స్‌లో పాల్గొన్నారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా త్వరలో తెలియబరుస్తామని జె.ఎస్.డబ్ల్యు. కో.హెచ్.ఆర్. మేనేజర్ తెలియజేశారు. కాగా ఈ ఇంటర్వ్యూలకు విజయనగరం గవర్నమెంట్ పాలిటెక్నిక్ నుండి 5మంది, వైజాగ్ గ.పా.నుండి 13మంది, విజయవాడ గ.పా.టె. నుండి 5మంది మెటలర్జి విద్యార్థులు, 10మంది ఎలక్ట్రికల్ విద్యార్థులు పాల్గొన్నారని, ఒంగోలు

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుశీల్‌కుమార్ ప్రియా

గ.పా.టె.నుండి 5మంది ఎలక్ట్రికల్ విద్యార్థులు, ఒక మెకానికల్ విద్యార్థి, ఒంగోలు రైస్ కృష్ణసాయి పిలిటెక్నిక్ నుండి 9మంది ఎలక్ట్రికల్, 3మెకానికల్, నెల్లూరు గ.పా.టె.నుండి ఒకరు మెకానికల్, నలుగురు ఎలక్ట్రికల్ విద్యార్థులు, ద్రాక్షారామం గ.పా.టె. నుండి 6మంది మెకానికల్, కావలి గ.పా.టె.నుండి ఒక ఎలక్ట్రికల్ విద్యార్థి ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ సుశీల్‌కుమార్ ప్రియా తెలిపారు. ఇంటర్వ్యూల నిర్వహణలో ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల టి.పి.ఒ. బి.శివకుమార్‌రెడ్డి, వై.శ్రీనివాసరాజు, నాయక్, రవితేజ పాల్గొన్నారు.

'కాకర్ల' ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని పెద్దిరెడ్డి పల్లె గ్రామంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య సేవలు, మందులు అందిస్తామని కాకర్ల ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వారు సూచించారు.

ఆర్థికసాయం అందజేస్తున్న కాకర్ల

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలో ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ బుధవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలంలోని పొలంగారిపల్లెలో పక్షవాతంతో బాధ పడుతున్న వెంకటసుబ్బయ్యను, సోంపల్లి గ్రామంలో గుండెవ్యాధితో బాధపడుతున్న శ్రీనివాసులను, అంగవైకల్యంతో బాధపడుతున్న జమ్మల మడుగు ప్రకాష్‌కు అదేవిధంగా సీతారామ పురం కేంద్రంలో పలువురికి ఆర్థిక సాయం చేసి ధైర్యం చెప్పారు. మారంరెడ్డిపల్లి ఎస్‌టి కాలనీలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలకు హాజరయ్యారు.

పెన్షన్‌దారులు ఈకెవైసి చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లందరూ 9వ తేదీలోగా ఈకెవైసి పూర్తి చేసుకోవాలని సబ్ ట్రెజరీ అధికారి సి హెచ్ మమత తెలిపారు. బుధవారం అమె మాట్లాడుతూ ఈ కెవైసిని పెన్షనర్లందరూ పూర్తి చేసుకోవాలని కోరారు. స్వయంగా పూర్తి చేసుకోలేని వారు స్థానిక ఎస్‌టిఒ కార్యాలయంలో లేక నెట్ సెంటర్లలో చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని సబ్‌ట్రెజరీ కార్యాలయ పెన్షన్‌దారులందరూ ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు.

లోకస్ యాప్‌పై శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం రెండోరోజు మండలంలోని విఒఎలకు లోకస్ యాప్‌పై టిఒటి వెంకట రమణమ్మ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో ఫీల్డ్ వర్క్ నిర్వహిస్తున్నామని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం వెంకమ్మ, విఒఎలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని మహిమలురు, రామస్వామిపల్లిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం ఎంపిడిఒ సి.శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మహిమాలురు, రామస్వామిపల్లి సచివాలయాలను తనిఖీ చేసి సంబందిత రికార్డులను పరిశీలించారు. అలాగే మహిమలూరులో రూ.21లక్షలతో నిర్మస్తున్న రైతు భరోసా, రూ.17 లక్షలతో నిర్మిస్తున్న బల్క్ మిల్క్ కేంద్ర నిర్మాణ పనులను, నాడు-నేడు కింద ఉర్దూ పాఠశాలలో రూ.12లక్షలతో నిర్మస్తున్న మెయిన్ గేట్, ఇతర నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే రామస్వామిపల్లిలో రూ.35లక్షలతో నిర్మిస్తున్న సచివాలయం భవనం, 21లక్షల రైతు భరోసా నిర్మాణ పనులను పరిశీలించారు. సిమెంట్ లేని కారణంగా ప్రస్తుతం పనులు అగి ఉన్నవని మెటీరియల్ అందుబాటులోకి రాగానే పనులను ప్రారంభిస్తామని భవన కాంట్రాక్టర్ తెలియజేశారు. నాడు-నేడు కింద రూ.5లక్షలతో

పనులు పరిశీలిస్తున్న అధికారులు

నిర్మిస్తున్న అంగన్‌వాడీ స్కూలు నిర్మితమవుతున్న కిచెన్ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, కార్తిక్, ఇంజనీరింగ్ సహాయకులు రఘు, ప్రసాద్, వి.ఆర్.ఒ. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బోల్తా పడ్డ వాహనం

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై మినీ వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటన బుధవారం గంగుంట వద్ద చోటుచేసుకుంది. బద్వేల్ నుండి కోళ్ల వ్యర్థాలను నెల్లూరు చేపల చెరువులకు తరలిస్తుండగా బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి

ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చేవూరు చిన్న ఆధ్వర్యంలో పాత వూరు కృష్ణుని బొమ్మ సెంటర్ నివాసులు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ముసునూరు పిచ్చయ్య (రిటైర్డ్) ద్వితీయ వర్ధంతి సందర్భంగా జొన్నాయిగుంట ప్రాంతంలోని 100 మంది గిరిజనులకు ఆయన తనయుడు ముసునూరు వెంకటేశ్వర్లు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ముసునూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ముఖ్యంగా రక్తదానం, అవయవదానం, నేత్రదానం, అన్నదానం వంటి వాటిని చేస్తూ ఉంటామని తెలిపారు. వాటన్నింటికన్నా దానాల కంటే అన్నదానం గొప్పదని చెప్పుకోవాలన్నారు. ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చేవూరు చిన్న మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారికి పేదలకు, అనాథలకు, రోగులకు, వికలాంగులకు అన్నదానం మొదలైన దానం చేస్తే కచ్చితంగా మంచి ఫలితం వస్తుందని తెలిపారు.

సిఎం పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరం

ప్రజాశక్తి-కావలి

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 12వ తేదీ కావలిలో పర్యటించే అవకాశం ఉన్న నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి పర్యటించి ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత జెడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడామైదానాన్ని సందర్శించి, హెలిప్యాడ్, బ్యారికేడింగ్ ఏర్పాట్లపై ఆర్‌అండ్‌బి, పోలీసు శాఖ, విద్యుత్‌శాఖ అధికారులతో చర్చించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మినీ క్రీడా స్టేడియం స్థలాన్ని సందర్శించి బహిరంగసభ ఏర్పాట్లపై కలెక్టర్ హరి నారాయణన్ అధికారులతో చర్చించారు. తదుపరి వాహన పార్కింగ్ ఏర్పాట్లకు సంబంధించి జవహర్ భారతి విక్రమసింహపురి విశ్వవిద్యాలయ కళాశాలకు సంబంధించిన స్థలం, ఆర్.టి.సి

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ రామిరెడ్డి

డిపోకు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి హైమవతి, కావలి ఆర్.డి.ఒ. వి.కె.శీనానాయక్, జెడ్‌పి సి.ఇ.ఒ. చిరంజీవి, ఆర్‌అండ్‌బి, ఎస్‌పిడిసిఎల్ ఎస్ఇలు వెంకటసుబ్బయ్య, గంగాధర్, డిటిసి చందర్, డివిజనల్ అభివృద్ధి అధికారి ఎస్.కనక దుర్గా భవాని, కావలి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ మాధవరెడ్డి, పోలీసు శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : KANDUKUR
O.S.No. 233/2012

గంజం శ్రీనివాస మూర్తి – వాది
Vs
రామాల శింగారెడ్డి
మరియు ఇతరులు – ప్రతివాదులు

To,
D7. **దేవరపల్లి శ్రీనివాసుల రెడ్డి,** తండ్రి **రమణారెడ్డి,** ఉలవపాడు గ్రామం & మండలం, పాత ప్రకాశం జిల్లా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఎ.పి.
D8. **దేవరపల్లి సులోచన,** తండ్రి **రమణారెడ్డి,** ఉలవపాడు గ్రామం & మండలం, పాత ప్రకాశం జిల్లా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఎ.పి.

పై నంబరున వాది మీమీద దావా పరిహారములకు డిక్రీ కోరుచూ దావా దాఖలు చేసినందుకు మీకు దావాసమను నిమిత్తం **తేది: 9-5-2023** కి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 9-5-2023
కందుకూరు.

వై. సాంబశివరావు
వాదితరపు అడ్వకేట్
కందుకూరు.